ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 10 ఏప్రిల్, 2026 | పేజీలు : 08

## అడవుల్లో నీటి వనరులు నిల్.. వన్యప్రాణుల అవస్థలు



**ప్రజాపక్షం/ నేరడిగొండ:**వేసవి ఎండల తీవ్రత పెరగడంతో అడవుల్లోని వాగులు, చిన్న చిన్న కుంటలు ఎండిపోయి వన్యప్రాణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. తాగునీరు లభించక గొంతు ఎండిపోయిన స్థితిలో మూగజీవాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు సాసర్ పిట్లలో నీటిని నింపకపోవడంతో, దాహార్తి తీర్చుకోవడానికి వన్యప్రాణులు అడవిని విడిచి గ్రామాల్లోకి, వ్యవసాయ పొలాల్లోకి వస్తున్నాయి. నేరడిగొండ మండల రేంజ్ పరిధిలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చే వనరులు అడుగంటిపోయాయని స్థానికులు చెబుతున్నారు. అటవీ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సాసర్ పిట్లలో ఎప్పటికప్పుడు నీటి నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తద్వారా పశుపక్షాదులు, వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా అడవిలోనే దాహం తీర్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సాసర్ పిట్లను వినియోగంలోకి తీసుకురావాలని అటవీ ప్రాంత గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మత్తులో యువత చిత్తు

### అమ్మ కన్నీరు..నాన్న నిస్సహాయం
### మద్యం, గంజాయి మత్తులో మునిగిన యువత భవిష్యత్తు
### ప్రజల ఆరోగ్యం కన్నా ప్రభుత్వ ఆదాయమే ముఖ్యమా..?





**ప్రజాపక్షం/రాయికల్ :** ఒకప్పుడు ఇంటి ముందు నవ్వులు పూయిస్తూ..తల్లిదండ్రుల ఆశల దీపంగా వెలిగిన ఆ చిన్నారులు..పెరిగి పెద్దవారైన తర్వాత చెడు వ్యసనాలకు బానిసలై..మద్యం మత్తులో తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారు. కళాశాలలో పెనవేసుకున్న స్నేహబంధాలతో పాటు పుట్టి పెరిగిన ఊరిలో చిరుప్రాయం నుండే చిగురించిన చెడు స్నేహాలతో సరదాగా మొదలైన మద్యం అలవాటు క్రమంగా బలపడి బానిసత్వంగా మారి బాటిల్ మత్తులో తమ భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు. కౌమార దశలో మొదలైన చిన్న చుక్క ఇప్పుడు కుటుంబాన్ని కుదిపేస్తున్న పెద్ద తుఫాన్ గా మారింది. కొడుకు మత్తును విడిచిపెట్టి మారుతాడని గంపెడు ఆశలు పెట్టుకున్న కన్న తల్లులు కన్నీరు మున్నీరవుతున్నారు. చెడు అలవాట్లకు బానిసలైన చెట్టంత ఎదిగిన కొడుకుని దండించలేని కన్నతండ్రులు నిస్సహాయంగా చూస్తూ..ఈ సమాజంలో మౌనంగా మగ్గిపోతున్నారు. కానీ మత్తులో మునిగిన యువతకు ఆ కన్నీళ్లు కనిపించడం లేదు. ఆ కన్నీళ్ల వెనుక దాగి ఉన్న కష్టం విలువ తెలియటం లేదు. మద్యం మత్తులో ప్రతి రోజు ఒక కుటుంబం చిత్తు అవుతూ చితికి పోతుంది. ప్రతి రోజు ఒక భవిష్యత్ మసకబారి చీకటిమయమవుతుంది. ఇది కేవలం ఒక ఇంటి కథ కాదు. సమాజాన్ని మొత్తం కుదిపే నిశ్శబ్ద విపత్తుపై ప్రత్యేక కథనం.

**మద్యం మత్తులో మునిగిన యువత భవిష్యత్ :** పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా యువతలో మద్యం అలవాటు రోజురోజుకీ పెరుగుతోంది. సరదాగా మొదలైన అలవాటు ఇప్పుడు బానిసత్వంగా మారి కుటుంబాలనే కాక సమాజాన్ని కలవరపెడుతోంది. చదువు, ఉద్యోగం, లక్ష్యాలు అన్ని పక్కన పెట్టి మద్యం మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుంటున్న యువత సంఖ్య ఆందోళన కలిగిస్తుంది. కాలేజీ ప్రాంగాణాల నుంచి బెల్ట్ షాపుల వరకు యువకులు గుంపులుగా కనిపిస్తూ మద్యం సేవించడం సాధారణమైపోయింది. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయి. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతుంటే..ప్రభుత్వ యంత్రాంగం మాత్రం ఆదాయం పేరుతో ఖజానా నింపుకుంటూ..మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తుందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నిరుద్యోగం ఒత్తిడి, చెడు స్నేహాలు, సోషల్ మీడియా ప్రభావం వంటి కారణాలు యువతను మద్యం వైపు నెడుతున్నాయి. ఒకసారి అలవాటు పడితే దాని నుంచి బయటపడడం కష్టమవుతుంది. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదల ఇవన్నీ మద్యం మత్తు వల్లే జరుగుతున్న దుష్పరిణామాలని పలువురు ఆరోపిస్తున్నారు. యువతే దేశ భవిష్యత్తు అంటారు. కానీ అదే యువత మద్యం మత్తులో చిత్తు అయితే సమాజం ఎలా ముందుకు సాగుతుంది? మద్యం నియంత్రణపై కఠిన చర్యలు, అవగాహన కార్యక్రమాలు, కుటుంబ స్థాయిలో పర్యవేక్షణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**ప్రభుత్వాలకు ఆదాయమే ముఖ్యమా?** మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం రాష్ట్ర బడ్జెట్ లో కీలకంగా మారింది. కోట్ల రూపాయల ఆదాయం ఖజానాకు చేరుతుండగా, ఇదే సమయంలో యువత మద్యం మత్తులో బానిసలుగా మారుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. దీంతో ప్రజల్లో ఒక ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వాలకు ప్రజల ఆరోగ్యం కన్నా..ఆదాయమే ముఖ్యమా? ఒకవైపు మద్యం నియంత్రణపై ప్రచారాలు, నినాదాలు..మరోవైపు మద్యం దుకాణాల విస్తరణ ఈ విరుద్ధ పరిస్థితి తల్లిదండ్రుల గుండెల్లో అనుమానాలను పెంచుతోంది.మా పిల్లలు మద్యం మత్తులో నాశనం చేసుకుంటుంటే..ప్రభుత్వాలు మాత్రం ఆదాయ గణాంకాలు చూపుతున్నాయి"అనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వాల వాదన వేరేలా ఉంటుంది. మద్యం పూర్తిగా నిషేధిస్తే అక్రమ రవాణా పెరుగుతుందని, నియంత్రిత విక్రయాల ద్వారా ఆదాయం సంపాదించి సంక్షేమ పథకాలకు వినియోగిస్తున్నామని చెబుతుంటాయి. కానీ సామాజికవేత్తలు మాత్రం మద్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, కుటుంబ విభేదాలు కలిపి చూస్తే ఆర్థిక లాభం కంటే నష్టం ఎక్కువేనని హెచ్చరిస్తున్నారు. ఆదాయం కోసం సమాజ భవిష్యత్తును ఫణంగా పెట్టాలా? లేక ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కాపాడే విధానాలపై దృష్టి పెట్టాలా? ఈ చర్చకు సమాధానం ఇవ్వాల్సింది మాత్రం ప్రభుత్వాలే.

**దూరం చేయటానికి కఠిన చర్యలు చేపట్టాలి:**ఈ విషయంలో పోలీసులతో పాటు సంబంధిత ఎక్సైజ్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మద్యం మత్తులో యువత దారి తప్పుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు కేవలం ఆదాయం కోణంలో కాకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. యువతను మద్యం నుంచి దూరం చేయడానికి కఠిన చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కాలేజీల సమీపంలో మద్యం దుకాణాలపై నిషేధం విధించాలి. అండర్ ఏజ్ కు మద్యం విక్రయించే వైన్ షాప్ నిర్వాహకులకు కఠిన శిక్షలు విధించాలి. రాత్రి వేళల్లో విక్రయాలపై పరిమితి విధించి, గస్తీలు పెంచి రాత్రివేళ అమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులపై ఉదాసీనత ప్రదర్శించకుండా ఉక్కు పాదం మోపాలి. స్కూల్లు, కాలేజీల్లో దుష్ప్రభావాలపై ప్రత్యేక సెషన్లుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. సోషల్ మీడియా, టీవీల ద్వారా అవగాహన ప్రచారాలు, మత్తు పదార్థాల వలన కుటుంబాలు పడుతున్న కష్టాలపై డాక్యుమెంటరీలు తీసి యువతను మరింత చైతన్యం చేయాలని కోరుతున్నారు.

## గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు



కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్యాస్ సరఫరా అంశంపై అదనపు కలెక్టర్లు జె. అరుణ శ్రీ, డి. వేణు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్యాస్ సరఫరా సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కమిటీలో జిల్లా అటవీ అధికారి, ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ కమిషనర్, ఐఒసిల్ ప్రతినిధి సహా మొత్తం 14 మంది సభ్యులు ఉంటారని తెలిపారు.ఐఓసిఎల్ ఆధ్వర్యంలో జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో గ్యాస్ ప్రాజెక్ట్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులోసి.ఎన్.జి స్టేషన్లు, డొమెస్టిక్, ఇండస్ట్రియల్, కమర్షియల్ కనెక్షన్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. రామగుండంలో 3 సి.ఎన్.జి స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రామగుండం నుంచి కరీంనగర్ వరకు 50 కిలోమీటర్ల పైపు లైన్ పనులు ప్రారంభించగా, అందులో 20 కిలోమీటర్లు పూర్తయ్యాయని, మిగిలిన 30 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.గ్యాస్ పైపుల ఏర్పాటుకు అనుమతులలో ఆలస్యం, రోడ్డు మరమ్మత్తు ఛార్జీలు, పని వేళల పరిమితులు వంటి అడ్డంకులను తొలగించి ప్రాజెక్టును వేగవంతం చేయడం కమిటీ ప్రధాన బాధ్యత అని తెలిపారు.గ్యాస్ సరఫరా, నిల్వలు, పంపిణీ ప్రక్రియలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులకు ఆదేశించారు. గ్యాస్ సరఫరా కు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఒ నరేందర్, ఈ ఈ ఆర్ అండ్ బి బావ్ సింగ్ , జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, జిల్లా అటవీ శాఖ అధికారి, శివయ్య , జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడటమే కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(సిపిఐ) ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ స్పష్టం చేశారు.గురువారం నిర్మల్ పట్టణంలోని చింతగుంటవాడ,మార్కెట్ రోడ్ ప్రాంతాల్లో ఇంటింటికి సిపిఐ' కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం,రైతుల కష్టాలు,విద్య,ఆరోగ్య రంగాల్లో నెలకొన్న సంక్షోభం ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుల,మత,అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టి,రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యంగా రైతాంగ సమస్యలపై స్పందిస్తూ పంటలకు సరైన కనీస మద్దతు ధర లేకపోవడం,ఎరువులు విత్తనాల ధరలు పెరుగడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.అలాగే కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని,కాంట్రాక్ట్ వ్యవస్థ వల్ల వారి హక్కులు కాలరాయబడుతున్నాయని మండిపడ్డారు.విద్య,వైద్యం సామాన్యులకు భారం అవుతున్నాయని,ప్రభుత్వ ఆసుపత్రులలో సదుపాయాల లేమి,ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ పెరిగిపోయాయని ధ్వజమెత్తారు.పెట్రోల్,డీజిల్,గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో ప్రభుత్వం వైఫల్యాలపై ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు.పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీ,తాగునీరు,రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని,ఇల్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు.ప్రజల సమస్యలను నేరుగా సేకరించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా,పోరాటాల ద్వారా పరిష్కారం సాధించే వరకు సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి,డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ దుర్గే అనంతరావు,ఎఐటియుసి మండల నాయకులు కోట్ల నారాయణ,సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతులనంతో హెచ్.ఐ.వి.ని అంతం చేద్దాం



ప్రజాపక్షం/ముత్తారం : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగింది. అలాగే మండలంలోని మచ్చుపేట,లక్కారం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో హెచ్ఐవి పైన ఆటో డ్రైవర్స్, అమాలి, ప్రజలకి అవగాహన కల్పిస్తూ.. రక్తనాళాలు సేకరించడం జరిగింది.అలాగే ఎన్సిడి కార్యక్రమం నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ కార్యక్రమంలో బిపి, షుగర్ పరీక్షలు చేయడంతో పాటు మందులు పంపిణీ చేసి గ్రామస్తులకి అవగాహన కల్పిస్తూ ప్రజారోగ్యం పరిశీలన ఆరోగ్యమే మహాభాగ్యం,పరిసరాల పరిశుభ్రత, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మచ్చుపేట సర్పంచ్ చిలువేరి జ్యోతిలక్ష్మణ్, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి,సబ్ సెంటర్ ఇంచార్జ్ బొల్లం దీప్తి, ఏఎన్ఎం.పుష్పలత,ఆశా కార్యకర్త కల్పన,సర్పంచ్ అత్త చంద్రమౌళి,కల్పన, విజయలక్ష్మి ,దుర్గమ్మ, శృతి తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## వినతి పత్రానికి స్పందించిన సింగరేణి అధికారులు



ప్రజాపక్షం/మంథని : దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు, చిల్లపల్లి గ్రామ సర్పంచ్ గోపు సంతోష్‌ల వినతి పత్రానికి సింగరేణి అనే అధికారులు స్పందించారు. గురువారం మంథని మండలం దుబ్బపల్లి, చిల్లపల్లి గ్రామాలను సింగరేణి అధికారులు సందర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాలలో ఉపాధి పథకం ఏర్పాటు చేస్తామని సింగరేణి అధికారులు తెలియజేశారు. జిఎం లలిత కుమార్ ఆదేశాల మేరకు ఫారెస్ట్రీ డిజిఎం బానోతు కర్ణ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు గ్రామంలో సందర్శించి ప్రజలకు ఉపాధి కల్పించే కార్యక్రమాల పట్ల ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. వినతి పత్రం స్పందించి గ్రామానికి వచ్చిన సింగరేణి అధికారులను సర్పంచ్‌లు,గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పర్యావరణ రక్షించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగం అవ్వాలని తెలిపారు. గ్రామస్తుల ఉపాధి చర్యలకు సింగరేణి అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల రవి, నరేష్ రావు, గ్రామస్తులు, సింగరేణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైటప్: గ్రామస్తులతో చర్చిస్తున్న సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు, సింగరేణి అధికారులు,తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ 12న మెగా మాక్ టెస్ట్ నిర్వహణ: కలెక్టర్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, పోలీస్ ఉద్యోగాల సాధనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్ లో భాగంగా నిర్వహించనున్న మెగా మాక్ టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా యువత పోలీస్ విభాగంలో SI/Constable, Forest Beat Officer ఉద్యోగాలకు సన్నద్ధం కావడానికి ఈ మెగా మాక్ టెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల విధానంలోనే రాత పరీక్ష నిర్వహించడంతో పాటు అభ్యర్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించబడతాయని తెలిపారు.ఈ మెగా మాక్ టెస్ట్ ఈ నెల 12వ తేదీ ఆదివారం రోజున జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, సీతా ఆర్ క్లబ్, గోదావరిఖనిలో ఉదయం 6:00 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.పెద్దపల్లి జిల్లా లో పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.రాత పరీక్షలో 1వ బహుమతి రూ.10,000, 2వ బహుమతి రూ.5,000, 3వ బహుమతి రూ.2,000, 4వ బహుమతి రూ.1,000 ఇవ్వబడుతాయని తెలిపారు. అలాగే ఫిజికల్ ఈవెంట్స్‌లో కూడా అదే విధంగా బహుమతులు అందజేయబడతాయని పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈ నెల 10వ తేదీగా నిర్ణయించబడినదని, అభ్యర్థులు QR కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949725997, 9573688952, 8333044460 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లావ్యాప్తంగా యువత ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ ప్రతిభను నిరూపించుకొని పోలీస్ ఉద్యోగాల సాధనలో ముందడుగు వేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఎంఓ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి (ఎక్స్ ఆర్మీ), యంగ్ ఇండియా మిషన్ సభ్యురాలు శ్వేత రెడ్డి,సిరి ప్రియా దర్శిని,తదితరులు పాల్గొన్నారు.

## 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు పొడిగింపు

### కార్యనిర్వాహక సంచాలకుడు జి. శ్రావణ్ కుమార్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :వార్షిక ప్రణాళిక 202526 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులుజి. శ్రావణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ , మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది),ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 16 లోపు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వాహక సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## బిఎల్ఒలుగా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీలు

### బిఎల్ఒ లుగా దూర ప్రాంతాలకు పంపడం ద్వారా ఆర్పీలపై ఆర్థిక భారం

ప్రజాపక్షం/పెద్దపల్లి :రామగుండం నియోజకవర్గం లో బూతు లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని ఆర్పీలు 2016 నుంచి వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది. ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు, ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు, అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. కనుక దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళెందుకు సుముఖంగా లేరు కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నందున 114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, కనుక జిల్లా కలెక్టర్ స్పందించి దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు వేసవి ఒకేషనల్ శిక్షణ



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు బ్యూటీ, వెల్నెస్,రిటైల్ మార్కెటింగ్ విభాగాలలో వృత్తిపరమైన ఆచరణాత్మక అంతర్గత శిక్షణను ఈ వేసవికాలం సెలవులలో సుశిక్షితులతో వృత్తి విద్యా కోర్సుల అధ్యాపకుల పర్యవేక్షణలో విజయవంతంగా 30 మార్చి 2026 నుండి 08 ఏప్రిల్ 2026 వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక వృత్తి విద్యా ఆచరణాత్మక అంతర్గత నైపుణ్య శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వారి అభిరుచిని బట్టి ప్రస్తుత నవతరంలో మెరుగైన స్వయం ఉపాధి అవకాశాలతో వారి జీవితంలో స్వశక్తితో ఆర్థిక చేకూర్పు ఆదాయ వనరుగా స్థిరపడుతూ ఇంకా కొంతమందికి ఉపాధి అవకాశాలను కల్పించే శక్తులుగా ఎదుగుటకు ఇది ఒక అరుదైన చక్కటి సదవకాశమని ఇంటర్ విద్యా సర్టిఫికెట్ తో పాటు, వృత్తి విద్యా సర్టిఫికెట్ కూడా సమాంతరంగా పొందుతారని,ఇలా రెండు సర్టిఫికెట్స్ పొందడం వల్ల విద్యార్థులకు అవకాశాలు మెరుగవుతాయని,ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు సదుపాయాలు కల్పించి శిక్షణ తరగతులు నిర్వహించడంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా పూర్తిస్థాయి పర్యవేక్షకులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్,వృత్తి విద్యా అధ్యాపకులు రత్న గోలి,వెంకటరాజం ఎజ్జు సుశిక్షితులు స్వప్న మహాలక్ష్మి బ్యూటీ పార్లర్ మంథని,రాజు,ఆదిశక్తి ఏ.ఎస్ మార్ట్ సూపర్ బజార్ మంథని ప్రధాన భూమిక పాత్రను పోషిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏప్రిల్ 14న అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 14న ఉదయం గం.10.00 లకు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## జి.ఎం.కాలనీ రోడ్ల సమస్యను పరిష్కరించండి

ప్రజాపక్షం/పెద్దపల్లి :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ జి.ఎం. కాలనీలో నెలకొన్న రోడ్ల దుస్థితిని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ కు (ఏఐఎస్ఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ వినతిపత్రం సమర్పించారు. జి.ఎం. కాలనీలో రోడ్లు పూర్తిగా ధ్వంసమై, గుంతలు ఏర్పడటం వల్ల ప్రజలు పడుతున్న అవస్థలను ఇన్‌చార్జ్ కమిషనర్ కి వివరించడం జరిగినదని,అధికార యంత్రాంగం వేగంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లపై ఉన్న గుంతల కారణంగా ఆటోలు,ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, సామాన్య ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సి.సి.రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని కోరారు.

## మండల కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

ప్రజాపక్షం/ముత్తారం:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా ఈనెల 3,4, తేదీలలో ముత్తారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ శిబిరంలో కంటి శస్త్ర చికిత్స చేసిన వారికి కంటి చూపు లోపం ఉన్నవారికి ఈనెల 13వ తేదీన ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ కార్యక్రమం ఉండగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు.అలాగే కేషనపల్లి బస్టాండ్ ఆవరణంలో ఉన్న స్వర్గీయ శ్రీ శ్రీపాదరావు విగ్రహం వద్ద వర్ధంతి ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జగన్ మోహన్ రావు, జిల్లా సెక్రెటరీ అంబటి చంద్రమొగిలి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్, ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య పరిశీలించారు.ఈనెల 13వ తేదీన జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారి కోరారు.ఈ సమావేశంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బియ్యని శివ కుమార్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గదం శ్రీనివాస్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెన సంపత్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమార స్వామి,మండల యువజన అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ఏఎంసీ డైరెక్టర్ బుచ్చం రావు, సింగిల్ విండో మాజీచైర్మన్ యాదగిరి రావు,కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు, సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టివిఎఇ జెఎసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెరుపు సమ్మె



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:టివిఎఇ జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని సర్కిల్ కార్యాలయం మెరుపు సమ్మె రెండవ రోజు కొనసాగింది. జిల్లా చైర్మన్ గన్ను నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని, వారికి కన్వర్షన్ ఇవ్వాలని, ఒకేసంస్థలో ఒకటే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అండ్ మ్యాన్ కార్మికులకు సంస్థలో విలీనం చే సుకోవాలని, పీస్ రేట్, బిల్ కలెక్టర్లు స్పాట్ బిల్లింగ్ , ఇతర కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చే శారు. తమ సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చే సామని హెచ్చరించారు. కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వెలిశెట్టి రమేష్, జాయింట్ సెక్రటరీ పురుమళ్ల సంతోష్, కొం టూ కృష్ణ, స్వప్న, వేణు, శ్రీకాంత్, రమేష్, చంద్రశేఖర్, మంగ, రామచందర్, నొస్తె నాగరాజు, రాజశేఖర్, రవీందర్, మోబిన్ లున్నారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎ స్‌కెసి ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాబ్‌మే ళా నిర్వహించారు. వివిధ విభాగాలకు చెం దిన సుమారు 460 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకుని ఉత్సాహంగా పా ల్గొన్నారు. విద్యార్థుల చురుకుదనం, ఆసక్తి ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. కళాశాల సెమినార్ హాలులో నిర్వ హించిన ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్, అకాడమిక్ కో ఆర్డినేటర్ తాళ్ల పల్లి రాజయ్య, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా క్టర్ హరిజోత్ కౌర్, టీఎస్‌కెసి కో ఆర్డినేటర్ డా.పి.సతీష్ కుమార్, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కో ఆర్డినేటర్ కె.సుధాకర్ త దితరులు హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపల్ ని తిన్ పాఠక్ మాట్లాడుతూ విద్యార్థులు జాబ్ మేళా అవకాశాలను సద్వినియోగం చేసుకు ని డిగ్రీ అనంతరం స్థిరమైన ఉద్యోగాలను సాధించాలన్నారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ తాళ్లపల్లి రాజయ్య మాట్లాడుతూ కళాశాల లో చదువుతూనే ఉద్యోగ అవకాశాలను అం దించే వేదికగా జాబ్ మేళాలు మారుతున్నా యని తెలిపారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా .హరిజోత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థి దశ లోనే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ భవిష్యత్తులో త్వరగా స్థిరపడవచ్చని పేర్కొ న్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వ కుంట రామకృష్ణ కార్యక్రమాన్ని విజయవం తం చేసిన అధ్యాపక, టిఎస్‌కెసి ప్లేస్మెంట్ సెల్, మెరీనా పెయింట్స్ యాజమాన్యం, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులు వార్డులను శుభ్రంగా ఉంచాలి

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట ప ట్టణ పరిధిలోని కొత్తపల్లి,రామన్నపల్లి, ధ ర్మారం లలో పారిశుద్ధ్యం పనులు నిర్వహి స్తున్న కార్మికులతో గురువారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, ఎవరికి కేటాయించిన వార్డుల్లో వారు సమయానుకూలంగా తమ తమ పనులు త్వరితగతిన పూర్తిచేసుకోవాల ని అలాగే మీయొక్క కౌన్సిలర్ వార్డు ప్రజల తో గౌరవంగా ఉండాలని ఎండాకాలం దృ శ్య వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న సమయ ంలో సమయానికి నీరు కానీ నిమ్మరసం కా నీ తీసుకోవాలని మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత కాబట్టి మీ కుటుంబానికి మీరే పెద్ద కాబట్టి మీ ఆరోగ్యం విషయంలో జాగ్ర త్తగాఉండిమీకుఏదైనాసమస్యలుఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ తెలిపా రు.

## ఆయుష్మాన్ భారత్ కార్డుల అందజేత

ప్రజాపక్షం/చొప్పదండి:ఆయుష్మాన్ భారత్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఆరోగ్య భద్రతను అందించేందు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చొప్పదం డిలోని 3వ వార్డులో కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేశారు. స్థానిక అధి కారులు, సిబ్బంది సమక్షంలో కార్యక్రమం జరిగింది.

## బాల్యం భద్రంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుంది

మేయర్ కొలగాని శ్రీనివాస్

ప్రజాపక్షం/కరీంనగర్:బాల్యం భద్రంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని నగరపాలక సంస్థ మేయర్ కొల గాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో గురువారం టీఎ న్జీవో భవన్ లో జిల్లా మహిళ శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్స్, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీని వాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీడీపీవో సబిత సమక్షంలో అర్బన్ ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లకు మేయర్ కొలగాని శ్రీనివాస్ తన చేతుల మీదుగా 175 మొబైల్ ఫోన్లు, 17 రిట్రోఫిట్టెడ్ మోటార్ వెహికల్ పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు గ్రోత్ డ్రైవ్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నా రుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగ న్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా పోషన అభి యాన్ ద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల నగరం లోని 35 అంగన్వాడీ కేంద్రాలకు వసతి సౌకర్యాల నిమిత్తం ఒక్కొక్క కేంద్రానికి లక్ష రూపాయల చొప్పున 35 లక్షలను విడుదల చేసి, కావల్సిన వస్తువులను సమకూర్చిం దని తెలిపారు. ప్రభుత్వాల పథకాలను క్షేత్రస్థాయిలో డిజి టల్ పద్ధతిలో నమోదు చేసేందుకు గాను ప్రస్తుతం టీచ ర్లకు నూతన స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశామని తెలిపారు. అంతే కాకుండా దివ్యాంగుల స్వయం ఉపాధికి, ప్రయాణ సౌకర్యానికి తోడ్పడేలా రిట్రోఫిట్టెడ్ మోటార్ వాహనాలను ఉపకరణాలను అందించినట్లు తెలిపారు. అంగన్వాడీలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని శిశువుల ఆరో గ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అంగ న్వాడీ టీచర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పోషన అభియాన్ పథకంను యాప్ ద్వారా సులభతరం చేయడం, డేటా నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం ప్రధాన ఉద్దేశం అన్నారు. అంగన్వాడీ టీచర్లు హెల్ప్ సర్వే వివరాలతో పాటు పిల్లల సమాచారం, గర్భిణీలు, బాలిం తల ఆరోగ్య వివరాలను నమోదు తోపాటు చిన్నారు పోషణ ఎత్తు బరువు వ్యరాలను సైతం డేటా ఎంట్రీ చేయ డానికి మొబైల్ ఫోన్లు ఉపయోగపడుతాయని తెలిపారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, సిడిపివో సబిత అంగన్వాడీ కేంద్రాల టీచర్లు , చిన్నారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## గడి మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించిన మున్సిపల్ కార్మికులు



ప్రజాపక్షం /మెట్‌పల్లి : ఏప్రిల్ 9మెట్‌పల్లి మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ కార్మికులు గడి మైసమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి బోనాలతో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు,మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.మున్సిపల్ కార్మికులు బోనాలతో మున్సిపల్ కార్యా లయం నుండి గడి మైసమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడు తూ, ప్రతి సంవత్సరం పరిశుద్ధ కార్మికులు ఈ విధంగా బోనా లతో నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతుం దని తెలిపారు. అమ్మవారి కటా క్షంతో పట్టణం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, కాజా అజీముద్దీన్, నాయకులు ముకీం, మేనేజర్ వెంకటలక్ష్మి , ఆర్ఓ అజ్మతుల్ల బేగ్, సానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, వెంకటేష్, సోమిడి శివ, ఇతర అధికారులు, పరిశుద్ధ కార్మికులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్ల తొలగింపుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊపిరి



ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని కోరుట్ల రోడ్ భీమేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రమాదకరంగా వెళ్లిన విద్యుత్ వైర్ల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఊరట లభించింది. లబ్ధిదారురాలు బింగి రేణుకకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పైనుండి విద్యుత్ లైన్ వెళ్లడంతో పనులు నిలిచి పోయాయి. సమస్య పరిష్కారం కోసం రేణుక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్, టీజీ ఎన్‌పీడీసీఎల్ అధికారు లతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించారు. గురువారం టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రమాద కర విద్యుత్ లైన్‌ను తొలగించడంతో ఇంటి నిర్మాణానికి ఉన్న అడ్డంకి తొలగి పోయింది. సమస్యకు శాశ్వత పరి ష్కారం లభించడంతో లబ్ధిదారురాలు రేణుక ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివా స్‌కు, వార్డు కౌన్సిలర్ సంగీత శ్రీకాంత్‌కు బింగి రేణుక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

జగిత్యాల జిల్లా వైద్యాధికారి డా.జి.సుజాత

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : సెకండ్ ఫేజ్ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగే ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో గురు వారం ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగించడానికి వాకతాన్ (రెడ్ రన్) ఎయిడ్స్ ర్యాలీ కలెక్టర్ కార్యాల యంలో జిల్లా వైద్యాధికారి డా.జి.సుజాత ప్రారంభిం చారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యలయం నుండి రాజీవ్ బైపాస్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.ఎం.జి కృష్ణమూర్తి గవర్నమెంట్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మెడికల్ కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎయిడ్స్ వ్యాధి లక్షణాల గురించి, వ్యాపించే విధానం గురించి, వ్యాధి తీవ్రత గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్లేకార్డు చేత పట్టు కొని, నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. కళాజాత బృందాలు ఎయిడ్స్ వ్యాధి పట్ల పాటలు పాడుతూ ప్రజ లను చైతన్య పరిచారు. అనంతరం మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ట్రాన్స్ జెండర్ లకు వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో 27 మందికి వైద్య సేవలు అందించి రక్త పరీక్షలు చేశారు. ఎయిడ్స్ వాకతన్ (రెడ్ రన్) కార్య క్రమంలో భాగంగా జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న 33 మంది ఖైదీలకు ఎయిడ్స్ కు సంబంధించిన సిఫిలిస్ గనే రియా రక్త పరీక్షలతో పాటు టీబీ స్క్రీనింగ్, కంటి పరీ క్షలు,దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సుజాత, గవర్నమెంట్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.కృష్ణమూర్తి, మెడికల్ కళాశాల ప్రిన్సి పల్ డా. సునీల్ కుమార్, జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధి కారి డా.ఎన్ శ్రీనివాస్, ఉప వైద్యాధికారి డా.ఎం.జైపాల్ రెడ్డి వైద్య అధికారులు డా.సంతోష్, డీపీవో రవీందర్, వైద్య సిబ్బంది, ఆంటి రెట్రో వైరల్ కేంద్ర సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొ న్నారు.

## మల్యాల తహసీల్దార్‌గా కిరణ్ కుమార్

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండల తహసీల్దా రుగా మండలోజు కిరణ్ కుమార్ గురువారం పదవి బాధ్యతలు చేప ట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన తహశీల్దార్ వసంత జగిత్యాల ఆర్డీవో ఆఫీస్ కు బదిలీపై వెళ్ళారు.కొడిమ్యాల మండలంలో తహసీ ల్దారుగా పని చేసిన కిరణ్ కుమార్ మల్యాల తహసీల్దారుగా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా విధుల్లో చేరిన తహసీల్దార్ ను వీఆర్ఎలు, కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్య క్రమంలో ఆర్.ఐ లు తిరుపతి, రాణి ,జూనియర్ అసిస్టెంట్లు,వీఆర్ ఎలు,తదితరులు ఉన్నారు.

## గొర్రెపల్లిలో ఘనంగా వెంకటేశ్వర కల్యాణం



ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో శ్రీ ల క్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని గురువారం అత్య ంత ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయ అర్చకులు ఉద యం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకార్చన జరిపించి స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపు నిర్వహించి ఏ ర్పాటుచేసిన కళ్యాణమండపంలో స్వామివారి కల్యాణాన్ని వేదమం త్రాలతో కన్నుల పండువగ జరిపించారు. స్వామివారి కళ్యాణాన్ని తి లకించిన భక్తులకు గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మ హా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.కాగా ఈ వేడుకల్లో కోరుట్ల ఎ మ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇ న్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు లు వేరువేరుగా స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆ ధ్వర్యంలో ఇరువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వే డుకల్లో గ్రామ సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ క దుర్ల నరసయ్య,ఉప సర్పంచ్ ,గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యు లు,వివిధ గ్రామాల నాయకులు ,భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నా రు.

## మల్లాపూర్ మండల కేంద్రంలో హిందూ సమ్మేళన నిర్వహణ

ప్రజాపక్షం/ మల్లాపూర్ : శుక్రవారం రోజున మల్లాపూర్ మండల కేంద్రంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. భరతమాత కూడలి వద్ద సాయంత్రం నిర్వహించే కార్యక్ర మంలో హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నూతన సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన...




ప్రజాపక్షం/వీర్నపల్లి:మండల కేంద్రంలోని మద్దిమల్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లకు సంబం ధించి స్థలాలను ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్ మండల ప్రజాప్ర తినిధులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నిరంతరా యంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు అత్యంత అవసరమని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో లోడ్ పెరుగుదల కారణంగా ఏర్పడుతున్న లో వోల్టేజ్ సమస్యలను తగ్గించ డంలో నూతన సబ్‌స్టేషన్లు కీలకంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్ల అంజయ్య, ఏ.డి. శ్రీని వాస్, ఏ.ఈ. రమేష్, సెస్ డైరెక్టర్ మల్లేశం, సర్పంచ్ రవి, కృష్ణ, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు తిరుపతి, ఉప సర్పంచ్ కుమార్, అనిల్, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మొహిసిన కిద్వాయ్ మృతి పట్ల తీవ్ర సంతాపం

ప్రజాపక్షం/మెట్‌పల్లి:మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి మొహిసిన కిద్వాయ్ మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ బాపూజీ తెలిపారు. ఆమె మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మంత్రివర్గాల్లో కేంద్ర మంత్రిగా సేవలందిస్తూ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విశేష కీర్తి పొందిన మహనీయురాలని కొనియాడారు.మొహిసిన కిద్వాయ్ పార్టీ లోపల కూడా కీలక బాధ్యతలు నిర్వహించి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలకు అండగా నిలిచారని తెలిపారు. ఆమె చేసిన సేవలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మొహిసిన కిద్వాయ్ ఆత్మకు శాంతి చేకూరాలని,ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు అందె మారుతీ బాపూజీ తెలిపారు.

## నేడు వేములవాడలో ఉచిత మెగా వైద్య శిబిరం..




ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణం ఈ రోజు మున్నూరు కాపు సత్రంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో మాతృశ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించనున్నారు. బీపీ, షుగర్, గుండె,కంటి, ఎముకలు, మహిళల ఆరోగ్య సమస్యలకు ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు అలాగే 2డి ఈకో, ఎక్స్‌రే, మామోగ్రఫీ, ఈసీజీ వంటి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వేములవాడ పట్టణ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 91000 33082, 96405 15720 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# రాయికల్‌లో మూతపడ్డ అగ్నిమాపక కేంద్రం

స్పందించని ప్రభుత్వ యంత్రాంగం

అగ్నికి ఆహుతి అవుతున్న ప్రజల ఆస్తులు

వైకుంఠ రథాలకు నిలయం

హామీ లకే పరిమితం అయిన ప్రజా ప్రతినిధులు

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం గత 15 సంవత్సరాల క్రితం ఒప్పంద ప్రాతిపదికన సిబ్బంది ,శకటం అందుబాటులో ఉండేది.కానీ వారి కాంట్రాక్ట్ ముగియడంతో మూత పడింది. ఆనాటి నుండి నేటి వరకు అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ స్పందించే వారే లేరు ప్రతి సారి వేసవి కాలంలో ఒకటి నుండి పది వరకు మండల వ్యాప్తంగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. సకాలంలో ఫైర్ ఇంజన్ రాకపోవడంతో బాధితులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారు. గతంలో రాయికల్, బోర్నపల్లి, ఇటిక్యాల, చెర్ల కొండాపూర్ ,రామోజీ పేట తదితర గ్రామాలలో ప్రమాదాలు జరగడంతో బాధితులు భారీగా నష్టపోయారు. దానికి కారణం దాదాపు 25 కిలోమీటర్ల దూరం ఉన్న జగిత్యాల 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెట్ పల్లి ల నుండి ఫైర్ ఇంజన్ రావాలంటే దాదాపు అరగంట నుండి గంట వరకు సమయం కావడంతో అగ్ని ప్రమాదం ఉధృతి పెరిగి నష్టానికి దారితీస్తుంది.

**వైకుంఠ రథాలకు నిలయం:** అగ్నిమాపక వాహనానికి నిలయంగా ఉండే కార్యాలయం ఇప్పుడు వైకుంఠ రథాలకు నిలయంగా మారింది. ప్రజల ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతుంటే మరోపక్క వైకుంఠరథాల కు నిలయంగా మారిన అగ్నిమాపక కేంద్రాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హామీలకే పరిమితమైన ప్రజాప్రతినిధులు:** రాయికల్ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఆనాటి ఎంపీ కల్వకుంట్ల కవిత నుండి ఇప్పటివరకు ఉన్న ఎమ్మెల్యే మాజీమంత్రి,బిజెపి,బిఆర్ఎస్‌ల నుండి అనేకమంది పార్లమెంటరీ నాయకులు ప్రజా ప్రతినిధులు హామీలు ఇచ్చిన ఆచరణ మాత్రం శూన్య ంగా ప్రజల ఆస్తులు రక్షించాల్సిన బాధ్యత అనేకమంది పునరుద్ధరణ చేయాలని ఉన్నందున తక్షణమే డిమాండ్ లు వస్తున్నాయి. గతంలో మంజూరు అయిన అగ్నిమాపక కేంద్రం ను రాయికల్ కు రాకుండ చేసి రాజకీయ బలంతో ధర్మపురి తరలించారని ఇకనైనా ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలని ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు.




# లోవోల్టేజ్ సమస్యలను తగ్గించడంలో నూతన సబ్‌స్టేషన్ కీలక పాత్ర

టిజి ఎన్ పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్

నూతన 33/11 కెవి సబ్‌స్టేషన్‌ల స్థల పరిశీలన

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : లో వోల్టేజ్ సమస్యలను తగ్గించడంలో ఈ నూతన సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఎన్ పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్ పేర్కొన్నారు. గురువారం తంగళ్ళపల్లి సెక్షన్ పరిధిలో పాపయ్యపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నూతన 33/11 కేవీ సబ్‌స్టేషన్, వీర్న పల్లి మండలం , మద్దిమల్ల గ్రామంలో నిూతన 33/11 కేవీ సబ్‌స్టేషన్ లకు సంబంధించి స్థలాలను సిరిసిల్ల సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్స్) బి. బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్ల అంజయ్య లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సిరిసిల్ల ప్రాంతంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, వినియోగదారులకు నిరంతరాయంగా మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు అత్యంత అవసరమని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటుతో పాపయ్యపల్లి సహా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందించబడుతుందని, ట్రాన్స్‌మిషన్ , డిస్ట్రిబ్యూషన్ నష్టాలు తగ్గి వ్యవస్థ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తు డిమాండ్‌ను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ సబ్ స్టేషన్ రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ఎన్పీడీసీఎల్ ముందుటుందని , ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ గోపినాథ్,అసిస్టెంట్ ఇంజనీర్ మధుకర్, సిహెచ్ పరశురామ్ సర్పంచ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తా

జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి పొందిన వంగ గిరిధర్ రెడ్డి.

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా,జిల్లా కార్యదర్శిగా నిబద్ధతగా పని చేసిన తనను గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి లభించడం ఆనందంగా ఉందని వంగ గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పార్టీ అధిష్ఠానం జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం తో నా బాధ్యత మరింత పెరిగిందని,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తానని తెలిపారు. తాను గతంలో మండల ఎన్ ఎస్ యు ఐ సభ్యునిగా, ఉమ్మడి కరీంనగర్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా, ముస్తాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి పదవుల లో కొనసాగినట్లు తెలిపారు.



తనకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు, రాష్ట్ర అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావుకు, మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లకు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గిరిధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరేలా పనిచేసి ప్రజల మన్ననలు పొందేలా పని చేస్తానని అన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్ట రాదని ఎస్ ఐ రాహుల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రోడ్లపై ధాన్యం అరబెట్టడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని , ద్విచక్ర వాహన దారుల ప్రాణాలు పోయే ప్రమాదాలు ఉంటాయని ఎస్ ఐ తెలిపారు. ధాన్యం రోడ్లపై అరబెట్టడం మూలంగా రాత్రి సమయాల్లో వాహనదారులు ధాన్యం కుప్పలను గుర్తించక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను నివారించుటకు రైతులెవరు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయ రాదన్నారు. తమ విజ్ఞప్తిని ఖాతరు చేయకుండా రైతులు ఎవరైనా రోడ్లపై ధాన్యం ఆరబెడితే ధాన్యం యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై కె . రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

## రజక సంఘం ప్రహరీ గోడ ప్రారంభం

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :మండల కేంద్రంలోని రజక సంఘానికి ఎన్నికలలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ రూ.3.50 లక్షలతో గురువారం రజక సంఘం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో రాజ్యసభ సభ్యులు కెఆర్.సురేష్‌రెడ్డి కేటాయించిన ప్రత్యేక నిధులచే ప్రహరీ గోడకు రూ.3 లక్షల 50 వేలతో ప్రారంభించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రజక సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, సురేష్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువలతో ఘనంగా సన్మానించామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మైలారం సుధాకర్, అధ్యక్షులు నరేందర్, అహ్మద్, సుభాష్‌గౌడ్, బద్రి, రాజేశ్వర్, అక్షయ్, నాగేష్, భూమేశ్వర నాయకులు , రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నాడు ఏడ్చాడు... నేడు ప్రజలను ఏడిపిస్తున్నాడు

కోరుకొండ చందర్

ప్రజాపక్షం/పెద్దపల్లి :రామగుండం లో ఎమ్మెల్యే పాలన పట్ల ప్రజలందరూ అసంతృప్తిగా ఉన్నారనీ, నాడు ఎన్నికల సమయంలో దొంగ ఏడ్పులు ఏడ్చి అధికారం రాగానే నేడు ప్రజలనుఏడిపిస్తున్నదని రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్ల నిర్మూలన బి.ఆర్.ఎస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న విధానాలకు కట్టుబడి రామగుండం నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ గురువారం జరిగిన రామగుండం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆయన మాట్లాడుతూ ఒక్క ఓటు దుర్వినియోగం అయినా ఆయా అభ్యర్థుల భవితవ్యమే మారుతుందని అన్నారు.రామగుండం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో చనిపోయిన వారి ఓటు ఉన్నా, ఇక్కడి నుండి వేరే చోటకు వెళ్ళినవారు ఉన్నా వారి ఓటును తొలగించే విధంగా అధికారులకు తెలియపర్చాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యే పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఎన్నికలప్పుడు తమ వద్దకు వచ్చి ఏడ్చి ఇప్పుడు తమను ఏడిపిస్తున్నారని ఆవేదన చెందుతున్నారని, వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఈ ప్రాంతం లోనే ఉండకుండా తరిమికొట్టడానికి రామగుండం నియోజకవర్గ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి మాజీజెడ్‌పిటిసి అముల నారాయణ, మురళీధర్ రావు, ఈ సమావేశం లో నాయకులు కౌశిక, హరి ,నడిపెల్లి మురళీధర్ రావు ,మాజీజెడ్‌పిటిసి ఆముల నారాయణ ,కార్పొరేటర్లు మేకల సమ్మయ్య యాదవ్, మేకల శారదా ,కరక పద్మ శ్రీనివాస్ రెడ్డి చతోకల రమేష్,చ గుర్రం ముత్యాలు చ నాయకులు నారాయణ,దాసు మారుతి పాల్గొన్నారు.

## ఠానాకలాన్ లో ఉపాధ్యాయుల ముందస్తు బడిబాట

ప్రజాపక్షం/ఎడపల్లి:ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ బడి ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ఐఐటీ ఫౌండేషన్ కోర్సుల కోసం వేల రూపాయాలు ఖర్చు చేస్తూ ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ధోరణిని మార్చేందుకు ఠానాకలాన్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ బడిలోనే ఐఐటి విద్యను ప్రవేశ పెడుతున్నట్లు ఉపాధ్యాయులు ప్రకటించారు. ఐఐటి బోధనకు కావాల్సిన ప్రత్యేక పాఠ్య పుస్తకాలను గ్రామం తరపునే సమకూర్చుకుంటున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు గ్రామం తరపున ప్రత్యేక ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి బోధించనున్నామన్నారు. ఇంటింటికీ తిరుగుతూ, ప్రైవేట్ బడులు వద్దు, ప్రభుత్వ బడులే ముద్దు అనే నినాదంతో తల్లిదండ్రులను చైతన్య పరిచారు. మన ఊరి పిల్లలు బయట ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు. మన పాఠశాలలోనే కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తాం. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని గ్రామ సర్పంచ్ గింటే అలేఖ్య శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గింటే అలేఖ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింతల వారి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన బెటాలియన్ కమాండెంట్

**ప్రజాపక్షం/ మావలః** యాపలగూడ 2వ బెటాలియన్ టీజీఎస్పీ కమాండెంట్ బి. వెంకటేశ్వర రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం ఆయన భైంసా వైపు ప్రయాణిస్తుండగా, మార్గమధ్యలో ఒక వ్యక్తి ఆకస్మాతుగా ఫిట్స్‌తో పడిపోవడాన్ని గమనించారు. వెంటనే తన వాహనాన్ని నిలిపి, సిబ్బందితో కలిసి ఆ వ్యక్తిని సురక్షిత ప్రాంతానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేసి ప్రాణాపాయం తప్పించారు. కమాండెంట్ చూపిన వేగవంతమైన స్పందన, సేవాభావాన్ని స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ప్రాణాలను కాపాడడంలో పోలీసులు ముందుంటారని నిరూపించారు.

## మానేపల్లి బాపు అంత్యక్రియల్లో కోనేరు కోనప్ప

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి సహకార సంఘం మాజీ చైర్మన్ మానేపల్లి బాపు అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. అనారోగ్యంతో గురువారం ఉదయం బాపు మృతి చెందిన విషయం తెలుసుకున్న కోనప్ప చిలపల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మృతుడి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మానేపల్లి బాపు మృతి పట్ల కోనప్ప విచారం వ్యక్తం చేస్తూ.. ఆయన మరణం స్థానిక ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. సిర్పూర్ మాజీ సర్పంచ్ ఖిజర్ హుసేన్, స్థానిక మాజీ సర్పంచ్, బ్రాహ్మణ సంఘం నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

### అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** నీటి సౌకర్యం ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటి సూచించారు. గురువారం సిర్పూర్ (టి) మండలంలోని నవేగావ్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేసిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమై 25 నుంచి 35 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం లభిస్తుందని వివరించారు. ప్రభుత్వం ఈ సాగును ప్రోత్సహించేందుకు ఎకరాకు 4,200 రూపాయల వరకు ఆర్థిక సాయం అందించడంతో పాటు డ్రిప్ సదుపాయం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎస్సి, ఎస్టి రైతులకు 100 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎదుగుదల సమయంలో అంతర పంటలు సాగు చేస్తూ అదనపు లాభాలు పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ మిషన్ కింద అర్హులైన రైతులందరూపేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



## గురుకులాలకు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు

### పాఠశాల అభివృద్ధికి రూ.20 లక్షల రూపాయల మంజూరు

**ప్రజాపక్షం / జన్నారం :** ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని అక్కపల్లిగూడ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో గురుకుల పాఠశాలలకు ఎంపికైన 28 మంది విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ సుష్మ భూమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, పనస మౌనిక, తరాల సుదీప, శ్రీలత, తేజ పాల్గొన్నారు.




## నిషేధిత మందులు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నిషేధిత పురుగుమందులు విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి హెచ్చరించారు. గురువారం సిర్పూర్ టి మండల వ్యవసాయ కార్యాలయంలో ఎరువులు, పురుగుమందుల డీలర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రతి విక్రయాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, నిబంధనల ప్రకారం రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. యూరియా విక్రయాల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా కేవలం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే రైతులకు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల నిల్వలు, ధరల పట్టికను దుకాణాల వద్ద ప్రదర్శించాలని పేర్కొన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు లేదా కాలం చెల్లిన మందులు విక్రయిస్తే లైసెన్సుల రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం తనిఖీలు చేపడతారని వెల్లడించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి గిరీష్, వివిధ గ్రామాల ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## బతికుండగానే చంపేశారు.. రెవెన్యూ అధికారుల నిర్వాకం

### న్యాయం కోసం బాధితుడి ప్రదక్షిణలు

**ప్రజాపక్షం / చెన్నూరు :** డబ్బు కోసం కక్కుర్తి పడి రెవెన్యూ అధికారులు చేసిన నిర్వాకంతో ఒక వ్యక్తి బతికుండగానే కాగితాల్లో శవమయ్యాడు. చెన్నూరు మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన బుడే వీరయ్యకు సర్వే నంబర్ 107/38లో ఐదెకరాల అసైన్డ్ భూమి ఉండగా, దానిపై కన్నేసిన కొందరు వ్యక్తుల కోసం అధికారులు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. వీరయ్య చనిపోయినట్లుగా చూపిస్తూ ఆ భూమిని రెండేళ్ల క్రితం ఇతర కులస్తుల పేరుపైకి మార్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమ భూమి అన్యాక్రాంతమైందని గ్రహించిన వీరయ్య తాను బతికే ఉన్నానని, తన భూమిని ఇతరులకు ఎలా కట్టబెడతారని రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయింది. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమి పట్టాదారుడి మరణానంతరం భార్య లేదా వారసుల పేరున మార్చాల్సి ఉండగా, భారీగా మామూళ్లు అందుకొని నిబంధనలను గాలికి వదిలేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరయ్య భార్య వెంకటమ్మ పేరున కేవలం ఒక ఎకరం 12 గుంటల భూమిని ఉంచి, మిగిలిన భూమిని ఇతర కులస్తులకు కట్టబెట్టడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరయ్యకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారని, అధికారుల నిర్వాకంతో తమకు ఆధారం లేకుండా పోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



### నేను బతికే ఉన్నాను వీరయ్య, బాధితుడు

నేను బతికి ఉండగానే నన్ను చంపేసి నా భూమిని ఇతరుల పేరున మార్చడం దారుణం. అధికారుల అవినీతి వల్ల నాకు ఏ ఆధారం లేకుండా పోయింది. రెండేళ్లుగా చెన్నూరు తహసీల్దార్ చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించిన వారిపై, పట్టాలు మార్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలి అని బాధితుడు వాపోయాడు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నాగపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## బట్టుపల్లి చౌరస్తాకు కావేటి సమ్మయ్య పేరు

### నామకరణం చేసిన ఎమ్మెల్సీ దండ విఠల్

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన దివంగత మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య సేవలు మరువలేనివని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండ విఠల్ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని బట్టుపల్లి చౌరస్తాకు సమ్మయ్య వర్ధంతి సందర్భంగా ఆయన పేరును నామకరణం చేస్తూ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సమ్మయ్య చేసిన సేవలకు గుర్తుగా ఈ చౌరస్తాకు ఆయన పేరు పెట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో చౌరస్తాలకు ప్రత్యేక గుర్తింపు అవసరమని, స్థానికుల అభిప్రాయాలను గౌరవిస్తూ సమ్మయ్య పేరు పెట్టడం సరైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాధన కోసం ఆయన పడిన తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. మున్సిపల్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## బజార్ కొత్తూరులో ఆయిల్ పామ్ గెలల కోత



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో బజార్ కొత్తూరు గ్రామంలో గురువారం ఉద్యాన అధికారిణి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ గెలలపు కోసం మార్కెట్‌కు తరలించారు. ఈ పంటకు పలురకాల సబ్సిడి రైతులకు ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ప్రస్తుతం నందిపేట్‌లో కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారిణి చెప్పారు. మొక్క నాటిన తర్వాత నాలుగు సంవత్సరాల నుండి దిగుబడి వస్తుందన్నారు.

## బాల్య వివాహాల నిరోధానికి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/ నేరడిగొండః** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో జిల్లా కల్టెకర్, డీడబ్ల్యూఓ ఆదేశాల మేరకు గురువారం గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. సర్పంచ్ అగ్గిమల్ల గోదావారి లక్ష్మన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల, ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి, సోషల్ వర్కర్ రవికాంత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుమారి గ్రామం 'బాల్య వివాహ రహిత గ్రామం' గా ఎంపిక కావడం పట్ల పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. మున్ముందు కూడా గ్రామంలో బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ లేని విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుకర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్, గ్రామీణ పోలీసులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మానవ హక్కుల సంస్థ సభ్యుడు ఎన్.టి రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాంజిగోంగ్ పోరాట పటిమ ఆదర్శనీయం

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ప్రజాపక్షం/ ఉట్నూర్ః** ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వీరుడు రాంజిగోండ్ అని, ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఉట్నూర్ మండలం రాంజిగోండ్ నగర్‌లో నిర్వహించిన ఆయన వర్ధంతి సభలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు.ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాంజిగోండ్ నగర్ సమస్యలను పరిష్కరిస్తానని, ముఖ్యంగా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ప్రజాపక్షం/ ఉట్నూర్ః** మండలంలోని గంగన్నపేట్‌లో కొత్తపల్లి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సొసైటీ వ్యవస్థాపకులు కొత్తపల్లి మహేందర్, కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంజీ గోండ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్ః** రాంజీ గోండ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదివాసి నాయకులు మెస్రం అశోక్ అన్నారు. గురువారం భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో రాంజీ గోండ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ఆదివాసీ పటేల్, మహజన్, గెడం సంతోష్, మెస్రం అశోక్, గాటియల్, కోరేంగా నవీన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/సారంగాపూర్ : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ మేరకు తహసిల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు దేవి శంకర్ మాట్లాడుతూ రైతులు మొక్క జొన్న కోసి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోతున్నారని దీంతో రైతులు దళారులను నమ్మి ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువకు విక్రయిస్తూ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని,అలాగే గతంలో నూ ఈ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ఈ వర్షా బా వ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికా రులు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. లక్ష్మీ నారాయణ గౌడ్,ఇప్ప మధు కర్ రెడ్డి,గన్ను పోతారెడ్డి,దత్తురాం, వంగ మోహన్ రెడ్డి,ఎడులాపురం ధనుంజయ్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మ ణ్,సతీష్ గౌడ్, భోజన్న,నాయక్ ,శ్రీధర్ తదితరులున్నారు.

## పంచాయతీ సెక్రటరీలకు ఎంపి ఒ సమావేశం

ప్రజాపక్షం/లోకేశ్వరం : మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపీ వో సోమరాజ్ మండలం లోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలోని శానిటేషన్ ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉండాలని మురికి కాలువలు డ్రెయిన్లు,చెత్తాచెదారం లాంటివి ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉండాలని పంచా యతీ సెక్రటరీలకు తగు సూచనలు తెలి పారు.గ్రామంలోనిన హౌస్ టాక్స్ పూర్తిగా వసూలు చేయాలని తెలిపారు.

## నైపుణ్యాలతో ఉన్నత.. శిఖరాలను అధిరోహించాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో గురు వారం దీక్షా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ య.గంగాధర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశం చుకోవాలని,అప్పుడే జీవితంలో గొప్ప శిఖ రాలను అధిరోహించడం సాధ్యమవతుం దని ఆకాంక్షించారు.నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా,ఎప్పటిక ప్పుడు మారుతున్న సాంకేతికతకు అనుగు ణంగా తమ నైపుణ్యాలన మెరుగుపరుచుకో వాలని ఆయన సూచించారు.అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శ నలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకు న్నాయి.ఈ వేడుకల్లో ప్రభుత్వ డిగ్రీ కళా శాల అధ్యాపకులు శ్రీహరి,దీక్షా డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ యం.శ్రీధర్,డైరెక్టర్లు,సి.బ వెంకట్ రెడ్డి,టి.ప్రమోదరావు,కె .శంకర్ ,వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యా ర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

# నిర్మల్‌లో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జయకృష్ణ రెడ్డి సేవల ప్రారంభం

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : వైద్య రంగంలో 20 ఏళ్లకు పైగా విశేష అనుభవం కలిగిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జయకృష్ణ రెడ్డి తన వైద్య సేవలను నిర్మల్ పట్ట ణంలో అందుబాటులోకి తీసుకువచ్చారు.అధునాతన రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్,స్పోర్ట్స్ మెడిసిన్ విభా గాల్లో నిపుణులైన ఆయన,ఇకపై ప్రతి నెల రెండవ గురు వారం నిర్మల్ పట్టణంలోని రోగులకు అందుబాటులో ఉంటారని ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా మోకాలు,తుంటి మార్పిడి శస్త్రచికిత్సల్లో రోబోటిక్ సాంకేతిక తను ఉపయోగించడం ద్వారా రోగులకు ఖచ్చితమైన చికిత్స,వేగవంతమైన కోలుకునే అవకాశం,దీర్ఘకాలిక ఫలి తాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.వీటితో పాటు కీహోల్ సర్జరీలు(ఆర్థ్రోస్కోపిక్),లిగమెంట్,మెనిస్కస్ వంటి క్రీ డా గాయాల నిర్వహణ,సంక్లిష్టమైన కీళ్ల సమస్య




లకు ఆయన అధునాతన చికిత్సలు అందించను న్నారు.నిర్మల్ పరిసర ప్రాంతాల రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కీళ్ల నొప్పులు,క్రీడా గాయా లతో భాధపడేవారు ముందస్తు అపాయింట్‌మెంట్ల కోసం నిర్మల్‌లోని దేవేందర్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లేదా సూర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సంప్రదించవ చ్చని సూచించారు.మరిన్ని వివరాల కోసం 9154989214 నంబరును సంప్రదించాలని కోరారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

ప్రజాపక్షం/బైంసా : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పశిక్షణ మహాభియాన్2026 కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లాలోని ముధోల్ నియోజకవర్గంలోని 4 మండ లాల ప్రశిక్షణ తరగతుల్లో ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పాల్గొని,మాట్లాడడం జరిగింది.సంస్థ పట్ల నిబద్ధత,క్రమశి క్షణ,నాయకత్వ లక్షణాలు,ప్రజలతో సాన్నిహిత్యం వంటి అంశాలపై సమగ్ర మార్గనిర్దేశం అందిస్తూ బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే ప్రధాన ఉద్దేశ్యం,భవిష్యత్ రాజకీయ,సామాజిక సవాళ్లకు ఎదుర్కొ నేలా కార్యకర్తలను తీర్చిదిద్దుతూ సమర్థవంతమైన నాయ కత్వాన్ని రూపొందించేందుకు ఈ కార్యక్రమం ఒక బల మైన వేదికగా నిలుస్తుంది.పండిట్ దీన్ దయాళ్ ఉపా ధ్యాయ ఆలోచనలు,అంత్యోదయ సూత్రం,సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా పార్టీ కార్యక



ర్తలు కట్టుబడి పని చేయాల్సిన అవసరాన్ని వివరించడం జరిగింది.ఈప్రశిక్షణ కార్యక్రమానికి వక్తలుగా బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్,రవి పాండే,నగర్ నారా యణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నా రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు గాలి రవి నల్లా రమేష్,తాడేవార్ సాయినాథ్,పట్టణ అధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ.టి.వి.ఏ.ఈ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికులు చేపట్టిన సమ్మెల గురు వారం రెండో రోజుకు చేరింది.జిల్లాలోని ఆర్టిజన్ కార్మి కులు,అన్ మ్యానుడు కార్మికులు,పీస్ రేటు కార్మికులు అందరూ ఏకమై విధులను బహిష్కరించి ఈ నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లా డుతూ ఆర్టిజన్ కార్మికులకు తక్షణమే ఎపిఎస్ఈబి నిబం ధనలను వర్తింపజేయాలని,అలాగే అర్హత ఉన్న ప్రతి కార్మి కుడికి కన్వర్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యంగా 2016 డిసెంబర్ 4వ తేదీ వరకు అన్ని అర్హతలు ఉండి కూడా సంస్థలో విలీనం కాని కార్మి కులను తక్షణమే క్రమబద్ధీకరించాలని,అలాగే అన్




మ్యానుడు కార్మికులను విలీనం చేసే ప్రక్రియను వేగ వంతం చేయాలని వారు డిమాండ్ చేశారు.పీస్ రేట్ కార్మి కులకు జీవో నెంబర్ 11 ప్రకారం రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని,కార్మికుల శ్రమకు తగిన ఫలితం దక్కాలని వారు పేర్కొన్నారు.సమస్యలు పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని,తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం..

ప్రజాపక్షం/బోథ్ : ఇంద్రమ్మ ఇల్లును ప్రారంభించిన బోథ్ ఎంపిడిఓ రమేష్,ఆత్మచైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ సర్పంచ్ కుర్మె అన్నపూర్ణమహేందర్.బోథ్ నియోజకవర్గంలోని సాయి నగర్‌లో ప్రజా పాలన కార్యక్ర మంలో భాగంగా అర్హులైన పేదలకు గృహసౌకర్యం కల్పించే లక్ష్యంతో నిర్మించిన ఇంద్రమ్మ ఇల్లు కుమ్రం రేణుక జంగు ల ఇల్లు ను గురువారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా గృహ లబ్ధిదారిణికి శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ ప్రజలకు సంక్షేమం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ ఎంపీ సోయం బాపురావు,నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆడే గజేందర్,డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాధవ్ ల సహకారం ఎంతో కీలకమని స్థానిక నాయకులు అభినం దించారు.పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వా సాన్ని పెంపొందిస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొ న్నారు.ప్రజా పాలనలో భాగంగా ఇలాంటి సంక్షేమ కార్య క్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని తెలిపారు.



## కిషోర బాలికలకు పోషకాహార పంపిణీ

ప్రజాపక్షం / వాంకిడి : కిషోర బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకో వాలని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కొబ్రాగాడే రాజ్ కుమారి అన్నారు. గురువారం వాంకిడి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో కిషోర బాలికలకు పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రానికి హాజరైన 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలి కలకు ఒక్కొక్కరికి 30 చొప్పున పల్లీ పట్టి, పోషకాహారంతో కూడిన చిక్కీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమారి మాట్లా డుతూ బాలికల్లో పోషకాహార లోపం నివారించడానికి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి ఈ ఆహార పదార్థాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల ఆరోగ్యం మెరుగుపడ టమే కాకుండా ప్రజల్లో పోషకాహారం పట్ల అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుం టున్న ఈ చర్యల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, కిషోర బాలి కలు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## రాంజీ గోండుకు ఘన నివాళి



ప్రజాపక్షం / తిర్యాని : భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాల నకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు మార సుకోలా రాంజీ గోండు అని ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు కొట్నాక గణపతి అన్నారు. బుధవారం తిర్యాని మండలంలోని చింతపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రాంజీ గోండు 166వ వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణపతి మాట్లా డుతూ నిర్మల్ జిల్లాలోని చారిత్రక ప్రదేశమైన వేయి ఉరుల మర్రిచెట్టు వద్ద రాంజీ గోండు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 1860 ఏప్రిల్ 9న నిర్మల్ ప్రాంతంలో జరిగిన పోరాటంలో ఆదివాసీల పాత్ర ఎంతో గొప్పదని ఆయన స్మరించుకున్నారు. అమరుల ఆశయాలను సాకారం చేయా లంటే ప్రభుత్వాలు చొరవ చూపి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఆదివాసీ వీరుల పోరాట పటిమను నేటి తరానికి చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆది వాసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిఫారసు లేఖల పేరిట.. మట్టి దందా అవాస్తవం

శ్రీరాంపూర్ఏరియా అధికార ప్రతినిధి అనిల్ కుమార్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సిఫారసు లేఖల పేరిట మట్టి దందా జరుగుతోందని ఒక వార్తా పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా నిరాధా రమని శ్రీరాంపూర్ ఏరియా అధికార ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ అన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో అభివృద్ధి పనులు, మౌలిక వస తుల కల్పన కోసం ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ అధికారుల అనుమతులతోనే మట్టిని అంద జేస్తున్నామని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేశారు. మట్టి తరలింపు అంతా సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే జరుగుతుందని అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి ట్రిప్పు వివరాలను సంబంధిత ప్రాజెక్టు అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తుల విని యోగం కోసం సింగరేణి సంస్థ నుంచి ఎలాంటి మట్టి తరలింపు జర గడం లేదని ఆయన వెల్లడించారు. ఒకసారి ప్రభుత్వ వ్యవస్థలకు మట్టిని అందజేసిన తర్వాత దాని వినియోగంపై ఆయా శాఖలదే బాధ్యత ఉంటుందని, సింగరేణికి ఎలాంటి సంబంధం ఉండదని వివ రించారు. అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎవరి వద్దనైనా ఆధా రాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో శ్రీరాంపూర్ ఏరియా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఎన్ఎస్‌యుఐ 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమ్‌గల్ పట్టణంలోని గురువారం బస్టాండ్ వద్ద ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహమాన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోదిరె స్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి నాగేంద్రబాబు హాజరై యువకులతో కలిసి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం సమస్యలపై పోరాడే తత్వం నాయకత్వ లక్షణాలను పెంపొందించి వారిని గొప్ప పౌరులుగా తీర్చి దిద్దుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు, యువత పాల్గొన్నారు.

## మూసి ఉన్నా మూత్రశాలలు.. పట్టించుకోని అధికారులు

ప్రయాణీకులన్ను ఇబ్బందులు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గల మూత్రశాలలను ఆర్టీసీ అధికారులు గత కొన్ని రోజుల క్రితం మరమ్మతులు చేయించారు. మరమ్మతులు చేసిన రోజులు మూత్రశాలలు మూసి ఉంచారు. మూత్రశాలలు మరమ్మతులు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఇక్కడ ఆర్టీసీ అధికారులు ఎవరూ కన్నెతి చూడటం లేదని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. మూత్రశాలలకు తాళాలు వేసి ఉంచడం వల్ల ఈ బస్టాండ్‌కు వచ్చిపోయే ప్రయాణీకులు మూత్రశాలలకు వెళ్లాలంటే మూత్రశాలలకు తాళాలు వేసి ఉండటం వల్ల ప్రయాణీకులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మోర్తాడ్ బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణీకులు మూత్రానికి వెళ్లాలంటే బస్టాండ్‌ను వదిలి ఎంతో దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణీకులు అంటున్నారు. బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన మూత్రశాలలకు ఎన్ని రోజులు తాళాలు వేసి ఉంచుతారని ప్రయాణీకులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఇప్పటికైనా ప్రయాణికుల సౌకర్యార్థం మూసి ఉన్న మూత్రశాలలను వెంటనే తెరిపించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను కోరారు.

# జాతీయ స్థాయిలో నిర్మల్ ఖ్యాతి

ఎస్‌పి జానకి షర్మిలను ఘనంగా..

సన్మానించిన టిముడబ్ల్యుజె(ఐజెయు)



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మహిళల భద్రత కోసం నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా నాయకులు పేర్కొన్నారు .రాష్ట్రంలోనే మొదటిసారిగా నారిశకి (పోలీస్ అక్క)) అనే వినూత్న కార్యక్రమాని శ్రీకారం చుట్టి,మహిళల రక్షణలో విశేష కృషి చేసినందుకు గాను నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిలకు ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్,ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య,ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మహిళల భద్రతను కాపాడటంలో ఎస్పీ జానకి షర్మిల తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా మహిళల్లో భరోసా నింపడమే కాకుండా,శాంతిభద్రతల పరిరక్షణలో నిర్మల్ జిల్లా పేరును జాతీయ,రాష్ట్ర స్థాయిలో గర్వప్రదంగా నిలిపారని ప్రశంసించారు.రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో జిల్లాలో పోలీస సేవలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.అనంతరం జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తసుకెళ్లగా,ఆమె సానుకూలంగా స్పందించారు.ఈ సన్మాన కార్యక్రమలంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ డి.యోగేష్,జిల్లా ఉపాధ్యక్షుడు ఖాలిద్,పోశెట్టి,సంతోష్,మహేష్ రావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ హెచ్ఐవిపై అవగాహన ఉండాలి

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/నిజామాబాద్:** ప్రతిఒక్కరూ హెచ్ఐవిపై అవగాహన ఉన్నప్పుడే దాని బారిన పడకుండా ఉంటారని అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ఆరోగ్య మిషన్ ఆరోగ్య వారోత్సవంలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో ఎయిడ్స్ అవగాహన వాకతాన్‌ను అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా వైద్యారోగ్యాధికారిని డాక్టర్ రాజశ్రీలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి గాంధీచౌక్ మీదుగా తిరిగి జనరల్ ఆస్పత్రికి రావటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ హెచ్ఐవిపై అవగాహన ఉన్నప్పుడే దాని బారిన పడకుండా ఉండగలరని, అయినా ప్రతిఒక్కరూ దీనిపై తెలుసుకోవాలన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారిని రాజశ్రీ జీజీహెచ్ లోని సంపూర్ణ సురక్ష కేంద్రం వద్ద రోగ నిర్ధారణ పరీక్షల క్లినిక్‌ను, ట్రాన్స్‌జెండర్ల కోసం రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రంను మైత్రి క్లినిక్ వద్ద ప్రారంభించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతిరావు, నోడల్ ఆఫీసర్, జిల్లా టిబి నియంత్రణాధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి, డిప్యూటీ డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అశ్విని, డాక్టర్ వెంకటేష్, డీఈ డాక్టర్ శ్రావ్య, టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవంతి, మెడికల్ ఆఫీసర్స్, డీహెచ్‌ఈ ఘనపురం వెంకటేశ్వర్లు, డీపీయం సుధాకర్, స్నేహ సొసైటీ సిద్ధయ్య, ఎఎంఓ రూప, మోయిజ్, నవీన్, రవి గౌడ్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, జిల్లా వైద్య కార్యాలయ సిబ్బంది, ఆఫీసర్ క్లబ్ సభ్యులు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిబ్బంది, టిబి కంట్రోల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేశారు.





# భారీ గర్భాశయ కణితిని తొలగించిన డాక్టర్లు

అభినందించిన జిజిహెచ్

సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భారీ గర్భాశయ కణితిని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు శస్త్ర చికిత్స ద్వారా బయటికి తీసి విజయవంతం చేశారు. రోగికి బాధ నుండి విముక్తి చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... నిజామాబాధ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఏప్రిల్ 4వ తేదీన రజియా బేగం (55) తీవ్ర కడుపు నొప్పి, కడుపు ఉబ్బరము తదితర లక్షణాలతో ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రి సంబందిత డాక్టర్లు పరీక్షించిన అనంతరం ఆ మహిళ గత 15 సంవత్సరాల క్రితం గర్భాశయ శ్రస్తచికిత్స చేయించుకోవడం జరిగిందని, గత ఆరు నెలలుగా ఎడమ పక్క కడుపు నొప్పి, కడుపు ఉబ్బరము తదితర లక్షణాలతో ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. అనంతరం తగిన పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు గురువారం జనరల్ సర్జన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కార్తీక్, ప్రసూతి, స్త్రీ రోగ నిపుణులు డాక్టర అరుణ రేఖ, డాక్టర్ భానుప్రియ, డాక్టర్ రవి నాగ ప్రసాద్, సభ తదితరుల సమన్వయంతో ఆపరేషన్ విజయవంతం చేసి రోగి కడుపు నుండి 25 * 20 సెం.మీ. గర్భాశయ తిత్తిని వెలికి తీశారు. ప్రస్తుతం రోగి సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. డాక్టర్ల బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రీనివాస్ అభినందించారు.



# పంచాయతీ కార్యదర్శి తీరుపై వార్డు సభ్యుల ఆగ్రహం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యవహారశైలిపై వార్డు సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పాలనలో భాగస్వాములైన తమకే సమాచారం ఇవ్వకుండా కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గురువారం మండల పరిషత్ అధికారి మన్మోహన్ శాస్త్రీకి వినతి పత్రం అందచేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించి ఏ చిన్న వివరాలు అడిగిన కార్యదర్శి పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వార్డు సభ్యులమని కూడా చూడకుండా ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని 4వ వార్డు సభ్యుడు ధమ్మపాల్ కొల్తే, 5వ వార్డు సభ్యుడు తోట వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ రికార్డులు, నిధుల వినియోగంపై అడిగిన వివరాలకు కనీసం స్పందన లేదని వారు పేర్కొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని బట్టి గల్లి శివారులో 371 సర్వే నెంబర్లుగల భూమిలో బైంసా వ్యవసాయ విస్తరణ అధికారి సాయినాథ్ భూమిలో గల పోషక విలువలు,లోపాలను తెలుసుకోవడానికి భూసార పరీక్ష నిర్వహించడం కోసం మట్టి నమూనాలను ఎలా సేకరించాలి అని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో రైతులు రావుల శివ,తోలాజీ సాయినాథ్, మల్లయ్య,లక్ష్మణ్,సిహెచ్ గోపాల్,ఆయిటి సాయినాథ్ బిట్టు,బోసి నారాయణ ఇతరులు ఉన్నారు.బైంసా మండలంలోని రైతులు భూసార పరీక్ష చేయించుకోవాలి అనుకుంటే ఈ విధంగా మట్టి నమూనాలను తీసుకొని వచ్చి బైంసా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇస్తే అధికారులు భూసార పరీక్ష నిర్వహించి రైతులకు రిపోర్ట్ అంద్విడం జరుగుతుంది దీని ద్వారా వచ్చే వానకాలంలో ఏ పంట వేసుకోవాలి అలాగే ఆ పంటకు ఎంత ఎరువుల మోతాదు వాడాలి భూమిలో గల పీహెచ్ ను బట్టి అనేది రిపోర్టులో తెలియజేయడం జరుగుతుంది.

## యాప్ డౌన్‌లోడ్ విద్యార్థుల్లో భారీ స్పందన

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని జి.ఆర్.పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డి.ఇ.ఇ.టీ (Digital Employment Exchange of Telangana) రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని కళాశాల డి.ఇ.ఇ.తతటి,టిఎస్‌కెసీ సమన్వయకర్త డా.ఎం.శంకర్ నిర్వహించారు.ఆయన ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని డి.ఇ.ఇ.టీ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ విధానం,దాని ప్రయోజనాలు,ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు.మెంటర్ గా డా.సంతోష్ కుమార్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా.భీమరావు మాట్లాడుతూ,డి.ఇ.ఇ.టీ ద్వారా విద్యార్థులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఐక్యూఏసీ సమన్వయకర్త డా.యు.రవి కుమార్,డా.ఓం ప్రకాష్,ఆర్.రాజు సురేందర్,దివ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని డి.ఇ.ఇటీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన పొందారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ మొబైల్ ఫోన్లలో డి.ఇ.ఇటి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్టేషన్ ప్రక్రియను పూర్తిచేశారు.

## గో ఆరాధన ఉద్యమానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:** గో ఆరాధన ఉద్యమానికి ప్రతి ఒక్కరు ముందుండాలని, గో పరిరక్షణ చట్టం బోర్డును సాధించేందుకు ఏప్రిల్ 27న జిల్లాలోని అన్ని తహసీల్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేస్తున్నట్టు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిల బారత గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో గో సమ్మాన్ అభియాన్ ప్రతినిధులు అనిల్ గోషాల్, కుషాల్ దాస్, భూపాల్ సింగ్, విహెచ్‌పి గోరక్ష విభాగం తెలంగాణ ప్రాంత కృషి ప్రముఖ్ ధాత్రిక రమేష్, ఇందూరు గో సేవా సమితి అధ్యక్షులు వీరమల్లి రమేష్, లక్ష్మి కాంతం, యాదగిరి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రయాణప్రాంగణంలో గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వార్డు సభ్యులు మహేష్, సంతోష్, ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### వాజేడు ఎస్సై జక్కుల సతీష్

**ప్రజాపక్షం/వాజేడు:**పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని వాజేడు ఎస్సై జక్కుల సతీష్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని మండపాక గ్రామ శివారులో గురువారం అక్రమంగా పశువులను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా,నాలుగు బొలెరో వాహనాలలో గుర్తుతెలియని వ్యక్తులు తరలిస్తున్నారని సమాచారం మేరకు అట్టి వాహనాలను ఆపి తనిఖీ చేయగా వాహనంలో దాదాపు 32 పశువులను నిర్బంధించి రవాణా చేస్తుండడంతో పోలీసులు వెంటనే అట్టి వ్యక్తులను అరెస్టు చేశారు. ఆ నలుగురు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. అనంతరం పశువులను భూపాలపల్లి జిల్లా రాంపూర్ గ్రామంలోని గోశాలకు సురక్షకతంగా తరలించారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఎవరైనా పశువులు నిర్బంధించే అక్రమ అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్‌కుమార్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యపకుడు వేముల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మానసిక ఆ రోగ్యం, సవాళ్లు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సవాళ్లు సమస్యలతో నిండి ఉంటుందని జీవితం పూలపాన్పు కాదని తెలివితేటలు,సామర్థ్యంతో ముందుకు సాగాలని అన్నారు.ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని అన్నారు. అలాగేశారీరక వ్యాయామం, న్యా యబద్ధమైన జీవనం, సామాజిక స్పృహ, ఇతరులతో పోల్చుకోవడం తగ్గిచుకోవాలని పగప్రతీకారాలు ద్వేషం వంటి భావాలకు దూరం గాఉండాలని అన్నారు.మంచి సామాజిక సం బందాలు, సరైన ని ద్ర,విశ్రాంతి,జీవన నాణ్యత, కృతజ్ఞతా భావం,సమతుల్య జీవన శైలి అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమౌతుందని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మానసిక ఆరోగ్య జీవితానిక శారీరక శ్రమ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర

### ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు




**ప్రజాపక్షం/ వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు సరైనది కాదని, ప్రభుత్వ హామీలతో కళాశాలలో విద్యార్థులను చేర్చుకున్నారని, ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులు గురిచేయడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్ అన్నారు. వరంగల్ ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోమని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైనది కాదని, పేద విద్యార్థుల చదువులకు హైకోర్టు తీర్పు గొడ్డలి పెట్టు లాంటిదని తక్షణమే హైకోర్టు తీర్పును పున:సమిక్ష చేసుకోవాలన్నారు. ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్నారని ప్రధానంగా ఫీజు రియంబర్స్‌మెంట్ పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 15 పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తక్షణమే హైకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్ష చేసుకోవాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ, అభిరామ్, కార్తీక్, నిఖిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, జిల్లా అధికార ప్రతినిధిగా యానయ్య



**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అయ్యోరి యాణయ్య ను రెండవ సారి నియామకం చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంగపేట మండలంలోని తక్కెళ్ళగూడెం గ్రామానికి చెందిన అయ్యోరి యానయ్యను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించింది పార్టీ ఆదేశాల మేరకు పనిచేయడంతో అర్నిశలు పనిచేస్తూ పార్టీ కోసం కష్టపడుతున్న పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేసిన వారికి పార్టీ గుర్తింపునిస్తుందని తానే నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన కార్యకర్తలందరికీ కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుందని అన్నారు. తనను నమ్మి కాంగ్రెస్ పార్టీ రెండవసారి అదే జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యత ఇచ్చినందుకు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క కి జిల్లా అధ్యక్షులు అశోక్ కి యువజన నాయకుడు కుంజా సూర్య కి అలాగే తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పార్టీ కార్యకర్తలకు పేరు పేరున కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రాంజీ గోండ్ వర్ధంతి




**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో ఆదివాసి మొదటి తరం పోరాట యోధుడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి ఏప్రిల్ 9న మంగపేట మండలంలో 166 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ, ఆదివాసి పోరాట యోధులను వీరులను స్మరించుకుంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆదివాసి గూడెంలో గ్రామంలో ఉత్సవాలుగా జరుపుకోవాలని కోరుతూ, బ్రిటీష్ నైజాంలకు వ్యతిరేకంగా రాంజీ గోండ్ పోరాటాలు చేశారని ఆయనతో పాటు వేయి మంది ని మర్రి చెట్టుకు ఉరి తీసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అయిన వర్ధంతి కార్యక్రమం చేయాలని డిమాండ్ చేస్తూ ఇలాంటి ఆదివాసి పోరాట యోధులు ఎంతో మంది పోరాటల ఫలితమే మనకు ఈ హక్కులు చట్టాలు రిజర్వేషన్ స్వేచ్ఛ అనుభవిస్తూనం కాబట్టి ప్రతి ఒక్కరు ఆదివాసి పోరాట యోధులను స్మరించుకుంటూ వాళ్ల స్ఫూర్తి తోటి పనిచేసి ఆదివాసుల హక్కులు చట్టాలు అస్తిత్వాన్ని మనగడను కాపాడాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, ఈసం రాజు, ఆక తిరుమలరావు, పున్నెం రాములు, చాద హరిబాబు, తాటి సునీల్, మన్య సీమ పరిరక్షణ సమితి మహిళ జిల్లా నాయకులు తోలేం సౌమ్య, ఇరప అరుణ, చుంచు వెంకటరమణ, జబ్బ నరేష్, కొమరం రవి, పూనెం నరసింహారావు, మేకల సమ్మయ్య, పాల్గొన్నారు.

## మండలంలో 1.95 కోట్లతో అభివృద్ధి పనులు

### రాష్ట్ర పంచాయితీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



**ప్రజాపక్షం/మంగపేట :**తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో మండలంలోని పలు గ్రామాలలో స్పెషల్ గ్రాంట్ కింది అభివృద్ధి పనులకు రూ.1.95 కొట్ల నిధులు మంజూరీ అయినట్టు రాష్ట్ర పంచాయితీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో సీఆర్ఆర్ నిధులకింద మండలంలో సుమారు 5 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. అదే విధంగా రెండవ విడతగా గురువారం 1.95 రూపాయల కోట్లతో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాని మంత్రి సీతక్క నిధులను మంజారు చేసినట్టు తెలిపారు మండలంలోని బుచ్చంపేటకు రూ 35 లక్షలు చెరుపల్లికి 45 లక్షలు, తిమ్మంపేటకు 70 లక్షలు కొత్త మల్లూరుకు 15 లక్షలు అక్కినపల్లి మల్లారానికి 30 లక్షలు మొత్తం 1 కోటి తొంబై అయిదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కకు ప్రభుత్వ పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాల 10 సంవత్సరాల కాలంలో ఒక్క గ్రామంలో సీసీ రోడ్లు పోసిన దాఖలాలు లేవని ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన అనంతరం అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతున్నాయని తెలిపారు.

## బాధిత కుటుంబంను పరామర్శించిన

### నాగ రమేష్

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామలో బిఆర్ఎస్ పార్టీ మండలం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కుదురుపాక చిట్టీ బాబు కుమారుడు జస్వంత్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ అయి తలకు తీవ్రమైన గాయాలు తగలాగా విషయం తెలుసు కున్న శ్రీరామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ వారి ఇంటికి వెళ్లి అబ్బాయి ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో మల్లూరు గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, మల్లూరు టెంపుల్ మాజీ చైర్మన్ ముకుందం సంతోష్, నవీన్, గోపి, శ్యాం ప్రసాద్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసి పిలుపు మేరకు తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం (కన్నెపల్లి) టిజి జెన్కో పంప్ హౌస్ ఎదుట గురువారం కాటారం, కాళేశ్వరం జెన్కో ఆర్టిజన్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.

## జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా: చెన్నం ఎల్లయ్య

**ప్రజాపక్ష/వాజేడు:**
కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వాజేడు మండలం నుంచి చెన్నం ఎల్లయ్యను ఎంపిక చేస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి, ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిక చేయడానికి సహాయం, సహకారాలు అందించిన వారికి చెన్నం ఎల్లయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయ సహకారాలు అందించిన వారిలో మంత్రి సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, యువ నాయకుడు కళ్యాణ్ ఉన్నారు.ఈ ఎంపిక పార్టీలో చెన్నం ఎల్లయ్య పాత్రను మరింత బలోపేతం చేస్తుందని, వాజేడు మండలంలో కాంగ్రెస్ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

### రిమాండ్ కు తరలింపు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కారల్ మార్క్స్ కాలనీలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ఇద్దరి నిందితురులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన భూపాలపల్లి నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో 23 మార్చిలో జరిగిన దొంగతనం కేసులో వేములవాడ మండలం సంకేపల్లి కి చెందిన జింక నాగరాజు, ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన బొబ్బిలి సదయ్యలను గుర్తించి, వారి వద్ద నుండి దొంగలించిన బంగారు ఆభరణాలను స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రాబోయే వేసవికాలం సెలవుల నిమిత్తం ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన బంగారు ఆభరణాలను తమతో తీసుకువెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం చేయాలని, ఊర్లోకి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్‌నకు సమాచారం ఇవ్వగలరుని సీఐ డి. నరేష్ కుమార్ తెలిపారు.